## ANDHRA JYOTHI

10 MAY 2020

### విద్యార్థులు, ఉద్యోగులతో పుదుచ్చేరికి బస్సు

యానాం, మే 9: లాక్‌డౌన్ నేపథ్యంలో యానాంలో చిక్కుకున్న పుదుచ్చేరికి చెందిన 26మంది విద్యార్థులు, ఉద్యోగులు శనివారం స్వస్థలాలకు బయలుదేరారు. పుదుచ్చేరినుంచి యానాం వచ్చిన ప్రత్యేకబస్సులో వారు వెళ్లారు. యానాం వై ఎస్ఆర్ చెక్‌పోస్టు వద్ద వారికి అధికారులు స్క్రీనింగ్ టెస్టు చేసి పంపారు. ఈ కార్యక్రమాన్ని పరిపాలనాధికారి శివరాజ్‌మీనా, ఎస్పీ భక్తవత్సలల్, సీఐ శివగణేష్ పర్యవేక్షించారు.

## ENADU

10 MAY 2020

### పుదుచ్చేరికి ప్రత్యేక బస్సు పయనం

**యానాం:** కేంద్ర హోంశాఖ నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం యానాం నుంచి పుదుచ్చేరికి శనివారం 27 మంది ప్రయాణికులతో బయలుదేరిన ప్రత్యేక బస్సును పరిపాలనాధికారి శివరాజ్‌మీనా పచ్చజెండాఊపి ప్రారంభించారు.

## PRAJA SAKTHI

10 MAY 2020

### పుదుచ్చేరికి పలువురు పయనం

యానాం : లాక్‌డౌన్ నేపథ్యంలో యానాంలో చిక్కుకుపోయిన పలువురు పుదుచ్చేరికి ప్రత్యేక బస్సులో బయల్దేరి వెళ్లారు. వీరిలో ఉద్యోగులు వలస కార్మికులు, విద్యార్థులు కలిపి 28 మంది ఉన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎఒ శివరాజ్ మీనా వారి వివరాలను నమోదు చేసుకుని పలు జాగ్రత్తలు తెలిపారు.



పుదుచ్చేరి బయల్దేరిన ఉద్యోగులు, కార్మికులు

## ANDHRA PRABHA

10 MAY 2020

### పుదుచ్చేరి బయలుదేరిన ప్రత్యేక బస్సు



**యానాం, ప్రభన్యూస్ :** కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరికి చెందిన వారు యానాంలోని విద్య ,ఉద్యోగం, ఉపాధి తదితర పనుల నిమిత్తం వచ్చి లాక్‌డౌన్ నేపథ్యంలో 45 రోజుల పాటు ఇక్కడే ఉండిపోవడంతో ఎట్టకేలకు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు నేతృత్వంలో స్థానిక పరిపాలనా అదికారి శివ రాజ్ మీనా సారధ్యంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు నడుమ 26 మందితో కూడిన పి ఆర్ టి సి ఒక ప్రత్యేక బస్సు పుదుచ్చేరికి బయలుదేరింది. స్థానిక వైఎస్సార్ చెక్‌పోస్ట్ వద్ద స్క్రీనింగ్, వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం అధికారులు బస్సు బయలు దేరేందకు అనుమతిచ్చారు.